RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -107 పేజీలు - 04 వెల - 04/- ఆదివారం 3 మే 2026

# పవన్ కళ్యాణ్ కు బాబు పరామర్శ



హైదరాబాద్‌లో పవన్ కళ్యాణ్ ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

గత కొంతకాలంగా పవన్ కు అనారోగ్య సమస్యలు

ఇటీవలే హైదరాబాద్‌లో శస్త్రచికిత్స

హైదరాబాద్‌లోని పవన్ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన చంద్రబాబు

శస్త్రచికిత్స నేపథ్యంలో తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచన

తన నివాసానికి వచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన పవన్

2లో.

# రుతుపవనాలు వస్తున్నాయ్!

## ఈసారి ముందస్తుగానే నైరుతి పలకరింపు

న్యూఢిల్లీ మే 2ఆంధ్ర ప్రగతి
మే నెలలో దేశవ్యాప్తంగా నైరుతి ముందస్తువర్షాలు పడతాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ)అంచనా వేసింది. ఈ నెలలో సాధారణం కంటే ఎక్కువవర్షపాతం నమోదవుతుం దని ప్రకటిం చింది. ేశవ్యాప్తంగాసగటు వర్షపాతం కంటే 110 శాతం ఎక్కువ వర్షాలు కురవడం జరుగుతుందని తెలిపింది. దక్షిణాది రాష్ట్రాల్లో అధిక వర్షపాతం నమోదు అవుతుందని పేర్కొంది. ఇదివేడిని తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగిస్తుం ది. ఉత్తరభారతదేశం సహా దేశవ్యాప్తంగా సాధారణ వర్షపాతం 64.1మిల్లీ మీటర్లు ఉంటుంది. ఈ ఏడా ది దానికంటే ఎక్కువవర్షాలు ఆశించవచ్చు.

ఈ నెల 14-16 మధ్య అండమాన్ దీవులకు

సాధారణం కంటే ఎక్కువ వర్షాలు పడొచ్చు

దక్షిణాది రాష్ట్రాల్లో అధికవర్షపాతం

మే నెలలో పగలు కంటే రాత్రి వేళల్లో ఎక్కువ ఉక్కపోత

భారత వాతావరణవిభాగం వెల్లడి

తెలంగాణలో క్లైమాక్స్కు చేరిన ఎండలు

పలుచోట్ల భారీ వర్షాల సూచన

2లో.






# నేడు నీట్

**అమరావతిమే 2ఆంధ్ర ప్రగతి** వైద్య విద్య కోర్సుల ప్రవేశాలకు సంబంధించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష(నీట్)-2026 ఆదివారం జరగనుంది. దేశవ్యాప్తంగా జరగనున్న ఈ పరీక్షకు నేషనల్ టెస్టింట్ ఏజెన్సీ(ఎన్టిఎ) ఏర్పాటు చేస్తోంది. సుమారు దేశవ్యాప్తంగా సుమారు 22.79లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న ఈ పరీక్షకు ఎన్టిఎ దేశవ్యాప్తంగా 552 పట్టణాల్లో, ఇతర దేశాల్లో 14 చోట్ల పరీక్ష కేంద్రాలను ఏర్పాటు **మిగతా 2లో...**

# భద్రతా కార్డులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం పీఆర్సీ నివేదికకు ఆదేశం

మాది ఫ్రెండ్లీ ప్రభుత్వం : ఉద్యోగ సంఘాల నాయకులతో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్‌మే 2ఆంధ్ర ప్రగతి**
తమది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత తమదేనని స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ, తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నాయకులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పీఆర్సీ నివేదికను వెంటనే సమర్పించాలని ఆదేశించినట్టు తెలిపారు. జూన్ 1లోగా ఆరోగ్య భద్రతా కార్డులు అందజేస్తామని హామీనిచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రతి పథకాన్ని ఉద్యోగులు భుజాన వేసుకుని పని చేశారని తెలిపారు. **మిగతా 2లో...**



# వాట్సాప్ వేదికగా వైద్య సేవలు

: ఏపీ ప్రభుత్వ సరికొత్త అడుగు

మనమిత్ర సేవలను అందుబాటులోకి తెచ్చిన ఏపీ ప్రభుత్వం

డిజిటల్ సేవల విస్తరణలో భాగంగా కీలక నిర్ణయం

వాట్సాప్ ద్వారా వైద్య సేవలను, సమాచారాన్ని సులభంగా పొందే అవకాశం

**అమరావతిమే 2ఆంధ్ర ప్రగతి**
ప్రజలకు, వైద్యులకు ఆరోగ్య సేవలను మరింత సులభతరం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. డిజిటల్ సేవల విస్తరణలో భాగంగా... ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ (ూవీజ) సేవలను 'మనమిత్ర' వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తెచ్చింది. ఇకపై ప్రజలు మరియు వైద్యులు తమ మొబైల్ నుంచి 9552300009 వాట్సాప్ నంబర్‌కు "హాయ్" లేదా "ఎఱ" అని మెసేజ్ పంపి..**మిగతా 2లో...**

# పాశ్చాత్య ప్రభావంతో మనదేశంలోనూ మార్పులు

సమాజంలో కొరవడుతున్న ప్రశాంతత

ఆధ్యాత్మిక చింతనతోనే పరిష్కారం -మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**నెల్లూరు మే 2ఆంధ్ర ప్రగతి**
పాశ్చాత్య వ్యామోహం ఎక్కువై మనదేశంలో కూడా మార్పులు వస్తున్నాయని భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. రోజూ పత్రికల్లో వచ్చే వార్తలను చూస్తోంటే సిగ్గేస్తోందని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. **మిగతా 2లో...**

# బీమా రంగంలోకి 100 శాతం ఎఫ్‌డీఐలు

నోటిపై చేసిన కేంద్రం

దేశీయ సంస్థల ఉనికికి ముప్పు




# సింగపూర్ పర్యటనకు ఏపీ బెస్ట్ టీచర్లు...

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సింగపూర్‌లో 5 రోజుల ప్రత్యేక కార్యక్రమం

ఆధునిక బోధన పద్ధతులపై టీచర్లకు శిక్షణ

ఉపాధ్యాయులు అభివృద్ధి చెందితే తరగతి గది మారుతుందన్న మంత్రి లోకేష్



**అమరావతిమే 2ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 37 మంది ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయులను ప్రత్యేక శిక్షణ కోసం సింగపూర్‌కు పంపింది. **మిగతా 2లో...**

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# సింగపూర్ పర్యటనకు ఏపీ బెస్ట్ టీచర్లు...

**(మొదటి పేజి తరువాయి)**

ఈ బృందం సింగపూర్ పర్యటనకు వెళ్లడం పట్ల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఉపాధ్యాయులు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సింగపూర్‌లో ఐదు రోజుల పాటు జరిగే ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటారు. ఆధునిక బోధన పద్ధతులు, విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచనను (క్రిటికల్ థింకింగ్) పెంపొందించడం, విద్యార్థి కేంద్రిత బోధన వంటి అంశాలపై వీరికి లోతైన అవగాహన కల్పించనున్నారు. ప్రపంచ స్థాయి ఉత్తమ విద్యా విధానాలను నేర్చుకుని, వాటిని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని మంత్రి లోకేష్ వివరించారు.

"ఉపాధ్యాయులు అభివృద్ధి చెందితేనే తరగతి గది రూపాంతరం చెందుతుంది" అనే బలమైన ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు. ఈ అంతర్జాతీయ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల నైపుణ్యాలు మెరుగుపడి, రాష్ట్ర విద్యా వ్యవస్థ మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# పవన్ కళ్యాణ్ కు బాబు పరామర్శ

**మే 2ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం చంద్రబాబు జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసానికి వెళ్లారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కల్యాణ్, ఆయన భార్య అనా కొణిదెల సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్ ఆరోగ్య పరిస్థితిని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. ఆరోగ్యం పూర్తిగా కుదుటపడే వరకు తగిన విశ్రాంతి తీసుకోవాలని పవన్‌కు సూచించారు.

ఈ సందర్భంగా ఇరువురు నేతలు కాసేపు సమావేశమై రాష్ట్రంలోని తాజా పరిస్థితులపై క్లుప్తంగా చర్చించుకున్నట్లు సమాచారం. తన ఆరోగ్యం గురించి తెలుసుకునేందుకు స్వయంగా నివాసానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు నీట్

**(మొదటి పేజి తరువాయి)**

చేసింది. ఎపిలో సుమారు 70వేల మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకునట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా 28 పట్టణాల్లో సుమారు 150పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసింది. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు అరగంట ఎన్టిఎ తెలిపింది. ఆదివారం పలు చోట్ల వర్షం కురిసే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా విద్యార్థులు ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొంది. విద్యార్థులకు ఏవైనా సందేహాలు ఉంటే 011-40759000/011-69227700 నెంబర్లకు కాల్ చేయడం గానీ, neetug2026@nta.ac.in మెయిల్ ద్వారా గానీ సంప్రదించవచ్చని తెలిపింది.

# వాట్సాప్ వేదికగా వైద్య సేవలు

**(మొదటి పేజి తరువాయి)**

తదనంతరం వచ్చే మెనూలో 'ఆరోగ్య శాఖ' ఆప్షన్‌ను ఎంచుకుని ఈ సేవలను సులభంగా పొందవచ్చు. ఈ సరికొత్త విధానం ద్వారా వైద్యులు తమ రిజిస్ట్రేషన్ వివరాలు, దరఖాస్తుల స్థితిగతులు, రాబోయే సీఎమ్ఈ (జవీజు) కార్యక్రమాలు, క్రెడిట్ పాయింట్ల సమాచారాన్ని అరచేతిలోనే తెలుసుకోవచ్చు. అలాగే, సామాన్య ప్రజలకు ఉపయోగపడేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని ఓపీ సేవలు, బ్లడ్ బ్యాంక్ లలో రక్త లభ్యతతో పాటు ఆసుపత్రులలో మందులు, శస్త్రచికిత్సకు అవసరమైన సామగ్రి అందుబాటులో ఉందో లేదో ఇట్టే ఆరా తీయవచ్చు. వైద్యులకు, రోగులకు ఒకే వేదికపై అత్యవసర సమాచారాన్ని అందిస్తూ, పౌరసేవలను మరింత చేరువ చేసే దిశగా ఏపీ ప్రభుత్వం వేసిన ఈ అడుగు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# రుతుపవనాలు వస్తున్నాయ్!

**(మొదటి పేజి తరువాయి)**

అండమాన్ నికోబార్ దీవులకు నైరుతిరుతుపవనాలు మే 14 నుండి 16 తేదీల మధ్య చేరుకుంటాయని అంచ నా వేశారు. అనేక ప్రాంతాల్లోమెరుపు లు, ఉరుము లతో కూడిన వర్షాలు కురవవచ్చు.కొన్ని ప్రాంతాల్లో వేడిగాలులతో కూడిన రోజులు సాధారణంకంటే ఎక్కువగా ఉండవచ్చు. హిమాలయ పర్వత పాదప్రాంతాలు, తూర్పు తీర రాష్ట్రాలు, గుజరాత్, మహారాష్ట్రలో ఎక్కువ వేడి రోజులు నమోదవవచ్చు. కనీస ఉష్ణోగ్రత అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ గా ఉంటాయి.ఈ వర్షాలు వేడి ఒత్తిడిని తగ్గించి వ్యవసాయం, నీటి సమస్యలకు ఉపశమ నం కలిగిస్తా యి. వాతావరణ శాఖ డైరెక్టర్‌జనరల్ మృత్యుంజయ మోహపాత్రా ఈ అంచనాలనువివరించారు. మే నెలలో దేశంలో చల్లని రోజులు, వేడిరాత్రులు ఉండవచ్చని తెలిపారు. ఈ నైరుతి ముందస్తువర్షాలు సాధారణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల వేసవివేడిని తగ్గించే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా వర్షాలుసాధారణం నుండి ఎక్కువగా ఉండేలా అంచనా వేశారు. ఈపరిణామాలు వ్యవసాయం, సాధారణ జీవనానికి మంచి ఫలితాలను ఇవ్వవచ్చు.

# సిరిసిల్ల వాసుల మృతిపై కెటిఆర్ సంతాపం

## ఉస్మానియా మార్చురీ వద్ద మృతులకు నివాళి

**హైదరాబాద్,మే 2ఆంధ్ర ప్రగతి**



శంషాబాద్ వద్ద ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆరుగురు సిరిసిల్ల వాసుల పార్థివ దేహాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ మార్చురీ వద్ద ఆయన నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సర్దార్‌నగర్‌కు చెందిన బొల్లి శివకుమార్ (40), బొల్లి లాస్య (35) దంపతులకు కూతురు రిషిక (8) ఉన్నారు. వీరు హైదరాబాద్ సనత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. శివకుమార్ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా, లాస్య సివిల్‌సప్లై శాఖలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో సిరిసిల్లలో ఉంటున్న శివకుమార్ సోదరి కోడం తేజశ్రీ (శ్వేత) (36), భర్త శ్రీనివాస్ (41), పిల్లలు కృష్ణచంద్ర (14), మాధవ్ (11)తో కలిసి గురువారం హైదరాబాద్‌కు వెళ్లారు. శుక్రవారం రెండు కుటుంబాలు యాదగిరిగుట్ట, స్వర్ణగిరిలో దైవదర్శనానికి వెళ్లాయి. తిరుగు ప్రయాణంలో సాయంత్రం 4 గంటల ప్రాంతంలో శంషాబాద్ ఓఆర్ఆర్‌పై 16వ ఎగ్జిట్ వద్ద ఆగి ఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న కారు అతివేగంగా ఢీకొన్నది. దీంతో కారు లారీలో ఇరుక్కొని నుజ్జునుజ్జయింది. అక్కడికక్కడే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. కారులో నుంచి మృతదేహాలను అతికష్టం మీద వెలికితీశారు. ప్రమాదంలో శివకుమార్, లాస్య, శ్రీనివాస్, చిన్నారులు రిషిక, కృష్ణచంద్ర, మాధవ్ మృత్యువాతపడ్డారు. కోడం తేజశ్రీ(శ్వేత) చావు బతుకుల్లో ఉండగా హైదరాబాద్ ఉస్మానియా దవాఖానకు తరలించారు. అనంతరం కిమ్స్‌కు తరలించారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. సిరిసిల్లకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొల్లి రామ్మోహన్ సోదరుడు బొల్లి రాజు కొడుకు, కోడలు, అల్లుడి కుటుంబాలు మృత్యువాతపడటంతో తీవ్ర విషాదం నెలకొన్నది. విషయం తెలుసుకున్న శంషాబాద్ డీసీపీ యోగేశ్‌గౌతం ఘటనాస్థలానికి చేరుకున్నారు. డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి అలసిపోయి రెప్పవాల్చడంతో వేగంగా వెళ్లి కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఉంటుందని డీసీపీ వెల్లడించారు. దర్యాప్తులో ప్రమాదానికి గల కారణాలు తెలుస్తాయని చెప్పారు. సూర్యాపేట నుంచి నూకల లోడ్‌తో నంద్యాలకు వెళ్తుండగా లారీపై ఉన్న తాడిపత్రి సరిగాలేకపోవడంతో, సరిచేసేందుకు పక్కకు ఆపుకొన్నట్టు డ్రైవర్ శ్రీనివాస్ తెలిపారు. తాను డ్రైవింగ్ సీట్‌లోనే ఉన్నానని, క్లీనర్ లారీపైకి ఎక్కి తాడిపత్రి సరిచేస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు.. లారీని ఢీకొట్టిందని వెల్లడించారు.

------

# భద్రతా కార్డులు

**(మొదటి పేజి తరువాయి)**

"ఉద్యోగుల సహకారంతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయగలుగుతున్నాం. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల కోసమే మొదటి నిర్ణయం తీసుకున్నాం. ఉద్యోగులకు ప్రతీ నెలా మొదటి తేదీన వేతనాలు అందేలా చర్యలు తీసుకున్నాం. ఉద్యోగ సంఘాలు స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించుకునేలా అవకాశం కల్పించాం. ఉద్యోగుల బదిలీల విషయంలో గందరగోళం తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం నిర్వహించాం. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల బదిలీలు ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశాం. ఉద్యోగుల ఆరోగ్య భద్రతా కార్డుల ప్రతిపాదనపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ రెండేండ్లలో ప్రజా ప్రభుత్వంలో 67,760 ఉద్యోగ నియామకాలు చేపట్టాం. వంద రోజుల్లో ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం రూ.6 వేల కోట్లు చెల్లిస్తాం. ఈ నిధుల ఖర్చు ప్రాధాన్యతల నిర్ణయం మీదే. పీఆర్సీపై తక్షణమే రిపోర్టు అందించాలని అధికారుల కమిటీని ఆదేశించాం. రిపోర్టు ఆధారంగా పీఆర్సీపై నిర్ణయం తీసుకుంటాం. జూన్ 1లోగా ఆరోగ్య భద్రత కార్డులను ఉద్యోగులకు అందిస్తాం. ప్రతీ రెండు నెలలకోసారి గుర్తింపు సంఘాలు సమావేశమై సమస్యలపై ప్రభుత్వానికి రిపోర్టు అందించాలి. ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వండ మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత మాది" అని ఆయన భరోసా ఇచ్చారు.

**పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాం : డిప్యూటీ సీఎం భట్టి**

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను చాలా వరకు పరిష్కరించామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో రూ.వేల కోట్ల బిల్లులు పేరుకుపోయాయని చెప్పారు. దీనిపై కసరత్తు చేసి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకెళ్తున్నట్టు తెలిపారు. 100 రోజుల్లో దాదాపు రూ.6 వేల కోట్ల పెన్షన్ బకాయిలను క్లియర్ చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ప్రభుత్వానికి ఉద్యోగులపై ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని తెలిపారు. ఉద్యోగుల హెల్త్ కార్డులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవీయ దక్పథంతో ఆలోచించారని చెప్పారు. వారి సమస్యల పరిష్కారం కోసం సీఎం ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని వివరించారు. ఈ సమావేశంలో ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించిందని గుర్తు చేసుకున్నారు. టీవీవీపీలో 13,100 మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పీఆర్సీ, హెల్త్ కార్డుల సమస్యలతోపాటు ఉద్యోగ సంఘాల ఇతర డిమాండ్లను పరిష్కరించాలని సీఎంకు వారు విజ్ఞప్తి చేశారు.

**5న నిరసన కార్యక్రమాలు రద్దు**

సీఎంతో చర్చల నేపథ్యంలో ఈ నెల 5న నిర్వహించ తలపెట్టిన నిరసన కార్యక్రమంతో పాటు అన్ని రకాల కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్టు ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, టీజీఈజేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల డిమాండ్లపై స్పష్టతనిచ్చిన ముఖ్యమంత్రికి వారు ధన్యవాదాలు తెలిపారు. సీఎం హామీపై హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో ఉద్యోగ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస రావు, కో చైర్మెన్లు చావ రవి, జి.శ్రీనివాస్ రెడ్డి, పి.దామోదర్ రెడ్డి, జి.సదానందం గౌడ్, వి.రవీందర్ రెడ్డి, ముజీబ్ హుస్సేన్, బి.శ్యాం, కటకం రమేశ్, రామకృష్ణ గౌడ్, టి.లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, ఎండీ అబ్దుల్లా టీజీఈజేఏసీ సెక్రెటరీ జనరల్ వి. రాజశేఖర్, నాయకులు కె.రామకృష్ణ, ఎస్.రాములు, ఏ.వెంకటేశం, బానాల రామిరెడ్డి, నిర్మల, దర్శన్ గౌడ్, రమేశ్ పాక, తెల్కలపల్లి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాశ్చాత్య ప్రభావంతో మనదేశంలోనూ మార్పులు

**(మొదటి పేజి తరువాయి)**

ఎక్కడ చూసినా నేరాలు, ఘోరాలు, అశాంతి కనిపిస్తోందని అన్నారు. ఈ క్రమంలో మనిషి ఆధ్యాత్మిక జీవనం అలవర్చుకోవాలన్నారు. శనివారం నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం గొలగమూడిలో ఆయన పర్యటించారు. శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి జీవిత చరిత్ర, విశ్వంభరుడు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేశ్ రెడ్డి, దీపావెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఆధ్యాత్మికత మానసిక ఉల్లాసాన్ని, ఆనందాన్ని కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు పిల్లలకు సమయాన్ని కేటాయించట్లేదని.. మొబైల్, టీవీలకు మాత్రమే సమయాన్ని కేటాయించడం సరికాదని పేర్కొన్నారు. తిరుమల వేంకటేశ్వరస్వామిని ఏడాదిలో ఒక్కసారి మాత్రమే దర్శించుకోవాలని తాను నిర్ణయం తీసుకున్నానని చెప్పుకొచ్చారు. సమాజం గతితప్పినప్పుడే వారిని సరైన మార్గంలో పెట్టేందుకు దివ్య స్వరూపులైన యోగి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి, పుట్టపర్తి సాయిబాబా, షిర్డీ సాయిబాబా లాంటి అవధూతలు భూమిపైకి వచ్చారని ప్రస్తావించారు. ఏదైనా పని చేయాలంటే మనసులో, కుటుంబంలో, గ్రామంలో, రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో కూడా శాంతి ఉండాలని సూచించారు. ఏపీ విద్యశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరు చాలా బాగుందని ప్రశంసించారు. ఈ ఏడాది పదోతరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకువచ్చారని కొనియాడారు. మాజీ ప్రధాని వాజ్‌పాయ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో నాలుగుసార్లు కేంద్రమంత్రిగా, ఉపరాష్ట్రపతి పదవులు స్వీకరించానని ప్రస్తావించారు. తన కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె దీపా వెంకట్‌లతో... వారి వ్యాపారాల్లో తాను కలగజేసుకోనని, తన రాజకీయాల్లోకి వారు రావొద్దనే గౌరవ ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. మంచి పనులు చేసే వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సాహించాలని వెంకయ్యనాయుడు సూచించారు.

# బీమా రంగంలోకి 100 శాతం ఎఫ్‌డీఐలు

## నోటిఫై చేసిన కేంద్రం

## దేశీయ సంస్థల ఉనికికి ముప్పు

**న్యూఢిల్లీ మే 2ఆంధ్ర ప్రగతి**

భారత బీమా రంగాన్ని విదేశీ కార్పొరేట్ కంపెనీల చేతిలో పెట్టడానికి మోడీ సర్కార్ తుది నిర్ణయం తీసుకుంది. దేశీయ బీమా కంపెనీల్లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డీఐ) అనుమతిస్తూ ఆర్థిక మంత్రిత్వ శాఖ శనివారం నోటిఫై చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ఈ రంగంలో ఉన్న 74 శాతం పరిమితిని ఎత్తివేస్తూ.. విదేశీ ఇన్వెస్టర్లు ఇకపై భారతీయ బీమా సంస్థల్లో పూర్తి స్థాయి యాజమాన్య హక్కులను పొందేందుకు వీలు కల్పించింది. 'సబ్ కా బీమా సబ్ కి రక్షా' చట్టం-2025 కింద తీసుకువచ్చిన ఈ మార్పులు దేశీయ బీమా మార్కెట్ ముఖచిత్రాన్ని మార్చనున్నాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

**చెప్పాపెట్టకుండా కొనెయ్యొచ్చు.**

ఆర్థిక శాఖ నూతన నిబంధనల ప్రకారం విదేశీ ఇన్వెస్టర్లు ప్రభుత్వ ముందస్తు అనుమతి అవసరం లేకుండానే ఆటోమేటిక్ రూట్ ద్వారా పెట్టుబడులు పెట్టవచ్చు. బీమా రంగ నియంత్రణ సంస్థ అయిన ఐఆర్‌డీఏఐ పరిశీలన, ఆమోదం తర్వాతే ఈ ప్రక్రియ పూర్తవుతుందని ఆర్థిక శాఖ పేర్కొంటున్నప్పటికీ విదేశీ సంస్థలకు ఇది పెద్ద అడ్డంకి ఏమీ కాదు. బీమా కంపెనీలతో పాటు ఇన్సూరెన్స్ బ్రోకర్లు, రీ-ఇన్సూరెన్స్ ఏజెంట్లు, థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేటర్లు వంటి మధ్యవర్తిత్వ సంస్థలకు కూడా ఈ 100 శాతం వెసులుబాటు వర్తిస్తుంది. దీనివల్ల అంతర్జాతీయ స్థాయిలో పేరున్న బీమా దిగ్గజాలు నేరుగా భారతీయ మార్కెట్లోకి ప్రవేశించే అవకాశం ఏర్పడింది. ప్రయివేటు బీమా రంగంలో పూర్తి స్థాయి విదేశీ పెట్టుబడులకు అవకాశం కల్పించినప్పటికీ ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్‌ఐసీ)లో విదేశీ పెట్టుబడుల పరిమితిని కేవలం 20 శాతానికే పరిమితం చేస్తూ ప్రత్యేక నిబంధనను కొనసాగిస్తోంది. ఇతర బీమా కంపెనీలకు వర్తించే 100 శాతం ఎఫ్‌డీఐ నిబంధన ఎల్‌ఐసికి వర్తించదని పేర్కొంది. యాజమాన్య హక్కులు విదేశీయుల చేతికి వెళ్లినప్పటికీ ఆయా కంపెనీల్లో చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ లేదా సీఈఓ వంటి అత్యున్నత పదవుల్లో కనీసం ఒక్కరైనా నివాస భారతీయ పౌరుడై ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే విదేశీ వాటాల మార్పిడిలో జరిగే ఆర్థిక లావాదేవీలు ఆర్బీఐ నిర్దేశించిన ఫెమా నిబంధనలకు లోబడి ఉండాలి. మెజారిటీ విదేశీ వాటాలున్న సంస్థలు తప్పనిసరిగా భారతీయ కంపెనీల చట్టం-2013 కింద రిజిస్టర్ కావాల్సి ఉంటుంది.

**ప్రధాన ప్రమాదాలు..**

బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐలను కేంద్రం అనుమతించడం దేశీయ కంపెనీల ఉనికిని ముప్పులోకి నెట్టే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అపారమైన మూలధనం, అత్యాధునిక సాంకేతి కత కలిగిన అంతర్జాతీయ దిగ్గజాలు నేరుగా రంగప్రవేశం చేయడం వల్ల చిన్న స్థాయి స్వదేశీ కంపెనీలు తీవ్రమైన పోటీని ఎదుర్కోవాల్సి వస్తుంది. విదేశీ సంస్థలు మార్కెట్ వాటా కోసం ధరల యుద్ధానికి దిగితే, పరిమిత వనరులు న్న స్థానిక సంస్థలు నష్టాల భారంతో కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. తద్వారా ఈ కీలక రంగంపై దేశీయ పట్టు సడలి, నిర్ణయాధికారాలన్నీ విదేశీ యాజమాన్యాల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉంటుంది. అదే విధంగా 100 శాతం విదేశీ యాజమాన్యం వల్ల భారతీయుల వ్యక్తిగత, ఆర్థిక డేటా భద్రతపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కంపెనీ లాభాలన్నీ విదేశాలకు తరలిపోవడమే కాకుండా.. కీలక పదవుల్లో భారతీయులు ఉండాలనే నిబంధనలు కేవలం నామమాత్రంగానే మిగిలిపోయే ముప్పు ఉంది. ఎల్‌ఐసీకి రక్షణ కల్పించిన ప్రభుత్వం ప్రయివేటు రంగంలోని భారతీయ కంపెనీలను ప్రపంచ దిగ్గజాల పోటీకి వదిలేయడం వల్ల దీర్ఘకాలంలో దేశీయ బీమా పరిశ్రమ విదేశీ శక్తుల గుత్తాధిపత్యంలోకి వెళ్లే ఆస్కారం ఉంది.

**పెన్షన్ రంగంలోనూ కీలక సంస్కరణకు సిద్ధం..**


పెన్షన్ రంగంలోనూ కీలక సంస్కరణకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ) పరిమితిని 100 శాతానికి పెంచాలని సర్కారు భావిస్తోంది. ఈ మేరకు ప్రతిపాదనతో కూడిన బిల్లును వచ్చే (జులై లేదా ఆగస్టు) పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అయితే మోడీ సర్కార్ కు బీమా రంగాన్ని ప్రయివేటు పరం చేస్తున్న తీరుపై పౌర సమాజం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

# ఎండాకాలంలో కోతలు ఉండకూడదు

## సరఫరాలో ఎక్కడా లోటు రానీయవద్దు

## అధికారులకు మంత్రి గొట్టిపాటి సూచన

**, అమరావతిమే 2ఆంధ్ర ప్రగతి** వేసవిలో ఎంత డిమాండ్ ఉన్నా విద్యుత్ కోతలు ఉండటానికి వీల్లేదని ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు స్పష్టం చేశారు. అకాల వర్షాలు, అధిక వేడి వల్ల తాత్కాలిక కరెంట్ సమస్యలు తలెత్తినా వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. ఉత్పత్తి , సరఫరాలో ఎక్కడా లోటు రానీయవద్దన్నారు. శనివారం విద్యుత్ సీఎండీలతో మంత్రి గొట్టిపాటి టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. అధికారికంగా లేదా అనధికారికంగా ఏపీలో ఎక్కడా కరెంట్ కోతలు ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలు తలెత్తి విద్యుత్ కోతలు విధించాల్సి వస్తే ప్రజలకు ఆ సమాచారం చెప్పటంతో పాటు వెంటనే సమస్య పరిష్కరించేలా చూడాలని మంత్రి దిశానిర్దేశర చేశారు. వేసవి డిమాండ్‌కు తగ్గట్లుగా సరిపడా కరెంట్ అందుబాటులో ఉన్నా అక్కడక్కడా ఫిర్యాదులు ఎందుకు వస్తున్నాయని మంత్రి ఆరా తీశారు. అధిక ఉష్ణోగ్రతలతో పలుచోట్ల



ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోవటం, అకాల వర్షాల వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు వివరించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా ఆయా సమస్యల పరిష్కారానికి సిబ్బంది అందుబాటులో ఉంటూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 3 మే 2026

# బాల అకాడమీలో విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల త్యాగానికి ఘన సత్కారం.!










**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 02:**
ప్రతి విద్యార్థి విజేతగా నిలవడం ప్రతి తల్లిదండ్రులకి గర్వకారణం. విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాల పరిధితో ఉండే విషయం కాదు అది ఒక కల ఒక కృషి ఒక కుటుంబం యొక్క ఆశల ప్రతిబింబం అలాంటి ఆశలకు రెక్కలు ఇచ్చిన సంస్థ బాల అకాడమీ మరోసారి తన ప్రతిభను చాటుకుంది. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు అద్భుతమైన మార్కులు సాధించి తమ కష్టానికి తగిన ఫలితాన్ని అందుకున్నారు. సాధారణ స్థాయి నుంచి ప్రారంభించిన విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించడం ఈ విజయానికి ప్రత్యేకతలు తీసుకువచ్చింది. ఇది కేవలం మార్కుల విజయమే కాదు ఇది ఆత్మవిశ్వాసం పట్టుదల గురువుల మార్గదర్శనం కలిపి సాధించిన విజయం ఈ విజయాన్ని పురస్కరించుకొని బాల అకాడమీ ఆధ్వర్యంలో 'పదవ తరగతి విజయోత్సవ వేడుక'లో భాగంగా విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రతి ఒక్క విద్యార్థిని వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఇది కేవలం ఒక వేడుక కాదు ప్రతి తల్లిదండ్రి కష్టానికి ఇచ్చిన గౌరవం. ప్రతి విద్యార్థి విజయం వెనుక ఉన్న త్యాగాలకు నిదర్శనం. ఈ వేడుకలో ప్రతి విద్యార్థి కళ్ళల్లో ఆనందం, తల్లితండ్రుల మనసు గర్వంతో నిండింది. ఆ క్షణాలు అక్కడున్న ప్రతి ఒక్కరిని బాగోద్వేగానికి గురిచేసాయి. ఈ సభా సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎం జీవి.రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మేడం మాధవి లత మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విజేతగా తీర్చిదిద్దడం , విలువైన విలువలను అందించి, వారి భవిష్యత్తుకు పునాదులు వేయడమే పాఠశాల లక్ష్యమని, ఉపాధ్యాయులు అంకితభావం విద్యార్థుల కష్టం ,తల్లిదండ్రుల సహకారం ఈ విజయానికి కారణం అని ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కూడా వారి భావోద్వేకమైనటువంటి ప్రసంగాలతో వారి అనుభవాలను తెలియజేశారు.





# 28వ వార్డులో సింటెక్స్ ట్యాంకుల నీళ్లనే తాగాలి.

**- పైప్‌లైన్ నీటిని ఇతర అవసరాలకు మాత్రమే వినియోగించాలి.**

**- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు.**

**ఆంధ్ర ప్రగతి కర్నూలు టౌన్ మే 02:**
నగరంలోని 28వ వార్డు పరిధిలోని లక్ష్మీపురం, పందిపాడు, దూపాడు, అశ్వత్థపురం గ్రామాల ప్రజలు తమ వీధుల్లో ఏర్పాటు చేసిన సింటెక్స్ ట్యాంకులు, మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీటినే తాగునీటిగా వినియోగించాలని, పైప్‌లైన్ ద్వారా వచ్చే నీటిని ఇతర అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. శనివారం ఆయన లక్ష్మీపురం గ్రామంలో నీటి సంగ్రహ బావులు, తాగునీటి సరఫరా పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వేసవికాలం కారణంగా హంద్రీ నదిలో నీటి లభ్యత



గణనీయంగా తగ్గిందన్నారు. ఇన్‌ఫిల్ట్రేషన్ బావుల ద్వారా సేకరించే నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తున్నప్పటికీ, ప్రజలకు మరింత స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.
ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హంద్రీ నుంచి నీటి సరఫరా పొందుతున్న ఈ గ్రామాలకు ప్రతిరోజూ ప్రత్యేక మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నట్లు వెల్లడించారు. సింటెక్స్ ట్యాంకుల్లో నిల్వ చేసిన నీటినే తాగునీటిగా వినియోగించాలని, ఇంటి అవసరాలు, శుభ్రపరిచే పనులు, ఇతర సాధారణ అవసరాలకు మాత్రమే పైప్‌లైన్ నీటిని ఉపయోగించాలని స్పష్టం చేశారు. అంతకుముందు నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ, గణేష్ నగర్ తదితర ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.
కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈ నరేష్, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఎంజల్ ప్రణీత, అమినిటీస్ కార్యదర్శి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన తాటికొండ బుగ్గ రాముడు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 02:**24వ విడత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీలో భాగంగా నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు నివాసం ఉంటున్న కమ్మరి జయమ్మ మోకాలు ఆపరేషన్ చేపించుకున్న అనంతరం 41000/- నగదు చెక్కును అలాగే నందమూరి నగర్ నందు నివాసం ఉంటున్న షేక్ బాషా అనారోగ్యం అనంతరం 19000/- నగదు చెక్కును నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి.ఫిరోజ్ చేతుల మీదగా 38వ వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ ఎండి.ఫిరోజ్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపుగా 24వ విడత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది అని ఆయన అన్నారు ఇప్పటికి దాదాపుగా 3కోట్ల 13 లక్షల 73వేల 455 రూపాయలను 418 మంది లబ్ధిదారులకు అందజేయడం జరిగింది అని ఆయన అన్నారు. కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ పేద ప్రజల ఆర్థిక పరిస్థితిని గమనించి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్న ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు కి అలాగే స్థానిక మంత్రి ఎన్ ఎండి.ఫరూక్ కి వారి కుమారులు నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి.ఫిరోజ్, రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎండి.ఫయాజ్ కి మా తరుపున మా వార్డు ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియ చేస్తున్నాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మరియు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాణ్యం చెంచు కాలనీలో "నవోదయం" కార్యక్రమం..!

## ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్.

..మీ బంగారు భవిష్యత్తుకు మంచి బాటలో వేసుకోండి. - ..నేర రహిత సమాజం నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరూ సహకరించాలి.







**ఆంధ్ర ప్రగతి పాణ్యం మే 02:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నాటు సారా నిర్మూలన లక్ష్యంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నవోదయం" కార్యక్రమం శనివారం నంద్యాల జిల్లా, పాణ్యం మండలంలోని చెంచు కాలనీలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామస్థులతో సాన్నిహిత్యాన్ని పెంపొందించడం మరియు పలు సామాజిక అంశాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఉన్నారు. నాటు సారా తయారీ, రవాణా, విక్రయం వల్ల చట్టపరమైన ఇబ్బందులను, వాటికి అలవాటు పడటం వలన కలిగే అనారోగ్య సమస్యల గురించి తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ నాటు సారా నిర్మూలించేందుకు పూర్తిగా సహకరించాలని ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల వైపు మళ్లాలని సూచించారు.
అక్రమ మద్యం, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని, భవిష్యత్తు అంధకారంగా మారుతుందని, కాబట్టి ముఖ్యంగా యువత వాటికి దూరంగా ఉండి వారి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.
బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం చట్టరీత్యా నేరమని తెలియజేస్తూ ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మహిళల భద్రత వారి ఉపాధి కొరకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని వాటిని ఉపయోగించుకొని భవిష్యత్తులో ఉన్నతంగా జీవించాలని కోరారు.
ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు జరుగుతున్న సందర్భంలో వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులకు మీ వ్యక్తిగత సమాచారం వివరాలు పంచుకోవద్దని సూచించారు అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు వారు సూచించిన ప్రతి ఒక్క రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా మీ గమ్యాలు చేరుకోవాలని తెలియజేశారు.
సమాజంలో మార్పు రావాలంటే అది ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుంది కాబట్టి ఈ నవోదయం కార్యక్రమం ద్వారా మీలో మార్పు వచ్చి నేర రహిత సమాజాన్ని నిర్మించడం కోసం మీ వంతు సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ సీఐ కృష్ణమూర్తి, ఎస్సై శివప్రసాద్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఎంఈఓ కోటయ్య, ఆర్ఐ మధు మరియు స్కిల్ డెవలప్‌మెంట్ విభాగం ప్రతినిధి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లవరంలో పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ.



**ఆంధ్ర ప్రగతి మహానంది మే 02:**మహానంది మండలం బొల్లవరం గ్రామంలో రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. శనివారం మహానంది రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ కామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, భూ హక్కుల భద్రతే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో 936 పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు కాగా,700 పుస్తకాలను రైతులకు పంపిణీ చేశామన్నారు. మిగిలినవి ఆదివారం ఉదయం పంపిణీ చేస్తామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సరిత, సీనియర్ అసిస్టెంట్ సురేంద్ర, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, వీఆర్వోలు మాధవ, జేజీ బాబు, కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల విశ్వాసం బంగారం లాంటిది.!

**-శతాబ్ది వేడుకలతో కొత్త జీవితం. -..విశాఖ అగ్ర పీఠాధిపతి ఉడుముల బాల సందేశం.**








**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ మే 02:**
క్రైస్తవుల విశ్వాసం బంగారం లాంటిది, గత 2వేల సంవత్సరాలుగా క్రైస్తవులు దేవుని పట్ల విశ్వాసంతో జీవిస్తున్నారని విశాఖ అగ్ర పీఠాధిపతి ఉడుముల బాల అన్నారు. శనివారం నంద్యాల మండలంలోని పెద్ద కొట్టాల గ్రామంలో నిర్వహిస్తున్న శతాబ్ది ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రత్నాలు రాసులుగా పోసి అమ్మిన రాయలసీమలో వంద సంవత్సరాలుగా దేవుని విశ్వాసంలో కొనసాగుతున్న గ్రామ ప్రజలను అభినందించారు. ఏసుప్రభు జీవితం కూడా పశువుల కొట్టంలో ప్రారంభమైందనీ, ఈ గ్రామం కూడా మొదట కొట్టాలతోనే ప్రారంభం కావడం విశేషం అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఆధ్యాత్మిక మార్గంలో నడిపించాలన్నారు. గతంలో తల్లిదండ్రులంటే పిల్లలకు భయం ఉండేదనీ, ప్రస్తుతం తల్లిదండ్రులే పిల్లలకు భయపడే పరిస్థితులు వచ్చాయన్నారు. శతాబ్ది వేడుకలతో అందరూ సఖ్యతతో మెలిగి కొత్త జీవితానికి పునాది వేయాలన్నారు. కతోలిక సంఘం ఒక్కటే సామాజిక సేవకు కంకణం కట్టుకుందన్నారు. నేడు సామాన్య క్రైస్తవులు సామాజిక సేవలు చేయడం ఆనందదాయక మన్నారు. క్రైస్తవులు సామాజిక సేవలో భాగంగా అడగకముందే సాయం చేయాలన్నారు. తారతమ్య భేదాలు లేకుండా శతాబ్ది వేడుకల్లో పాల్గొనడం శుభపరిణా మన్నారు. మరణించి పునరుత్తానమైన దేవుడు యేసు క్రీస్తు ఒక్కరే అన్నారు. అనంతరం కర్నూల్ డయాసిస్ బిషప్ గోరంట్ల జ్వానేస్, విశాఖ అగ్ర పీఠాధిపతి ఉడుముల బాలను గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. అనంతరం నూరు వసంతాల చర్చి కి సంబంధించిన సావనీర్ ను విడుదల చేశారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో విజేతలకు నగదు బహుమతులను అందజేశారు.

**ఘనంగా గ్రామోత్సవం**

పెద్ద కొట్టాల గ్రామంలో నూరు వసంతాల జూబ్లీ వేడుకల సందర్భంగా శనివారం సాయంత్రం గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ పురవీధుల గుండా తేరును మేళతాళాలతో, తప్పేట్లతో ఊరేగింపు కొనసాగింది. భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ గ్రామోత్సవం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు కొనసాగించారు. చర్చి ఫాదర్ రాయపరెడ్డి ఆధ్వర్యంలో ఈ గ్రామోత్సవ తేరును బోరెడ్డి పురుషోత్తం రెడ్డి,యామ మహేశ్వర రెడ్డి,బోరెడ్డి రాజ శేఖర్ రెడ్డి,బోరెడ్డి చైతన్య రెడ్డి, గుండం బాల స్వామి రెడ్డి,పల్లె విజయ శేఖర్ రెడ్డి, ఆరోగ్య స్వామి,బి.ప్రసాద్ రెడ్డి,గోపీ స్వయంగా తయారుచేసి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



# ఫెయిల్ అయిన 10వ తరగతి విద్యార్థులకు 20 రోజుల ప్రత్యేక రెమిడియల్ తరగతులు.

**..20 మందికి పైగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక కోచింగ్ కేంద్రాల ఏర్పాటు.**

**..విద్యా ప్రమాణాల పెంపుకు సమగ్ర చర్యలు చేపట్టాలి.**

**..జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 02:**
10వ తరగతి పరీక్షల్లో అనుతీర్ణులైన విద్యార్థుల కోసం రాబోయే 20 రోజుల పాటు ప్రత్యేక రెమిడియల్ తరగతులు నిర్వహించి, వారందరూ ఉత్తీర్ణులయ్యేలా సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అమరావతి సచివాలయం నుంచి విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా, ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ ఆధ్వర్యంలో "బడి పిలుస్తోంది" కార్యక్రమం, రెమిడియల్ తరగతుల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జూమ్ సమావేశంలో కలెక్టర్



పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 10వ తరగతిలో ఫెయిల్ అయిన 3,743 మంది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారి విద్యా లోపాలను గుర్తించి ఉత్తమ విద్యాబోధన అందించాలని డీఈఓ జనార్దన్ రెడ్డిని ఆదేశించారు. కనీసం 20 మంది విద్యార్థులు ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి, సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుత ఉత్తీర్ణత శాతం 84.73గా ఉండగా, ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత శాతం 78.24గా నమోదైందని తెలిపారు. ఈ శాతాన్ని వందశాతానికి పెంచే దిశగా కృషి చేయాలని, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.
అడ్మిషన్ల ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, 5 సంవత్సరాలు పూర్తైన ప్రతి చిన్నారిని తప్పనిసరిగా మొదటి తరగతిలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులు బయటకు వెళ్లకుండా ట్రాన్సిషన్ విధానాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా, 60 మందికి పైగా విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలను 'మోడల్ ప్రైమరీ పాఠశాలలు'గా అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు మరియు రెమిడియల్ తరగతుల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# జిల్లా వ్యాప్తంగా మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ డే.

**..మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా విస్తృత తనిఖీలు. -..సరైన పత్రాలు లేని 53 వాహనాలు స్వాధీనం.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ మే 02:**
జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపియస్ ఆదేశాల మేరకు ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ ఐపియస్ పర్యవేక్షణలో, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పోలీసు సబ్ డివిజన్‌లలో శనివారం మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించారు.

**పత్తికొండ సబ్ డివిజన్ -**
దేవనకొండ మండలంలోని కప్పట్రాళ్ల గ్రామం ,
ఎమ్మిగనూరు సబ్ డివిజన్ మాధవరం పీఎస్ పరిధిలో ని- రచ్చు మద్రి గ్రామం ,
ఆదోని సబ్ డివిజన్ – ఇస్వి పీఎస్ పరిధిలో ని కపటి గ్రామం , కర్నూలు సబ్ డివిజన్ – కర్నూల్ ఒకటవ పట్టణ పీఎస్ పరిధిలో ని జోహారాపురం, ఇందిరమ్మ హౌసింగ్ కాలనీ ప్రాంతాలలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహించారు.
మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు , పోలీసు సిబ్బంది మొత్తం 130 మంది పాల్గొన్నారు. విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. 1,500 మంది ని తనిఖీలు చేశారు. 165 వాహనాలను తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 53 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.
మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక , చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేయించారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు.
ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి , కర్నూలు ఇన్చార్జి డిఎస్పి ఉపేంద్ర బాబు, సిఐలు, ఎస్సైలు , ఈగల్ టీం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 02:**
పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మంచి మనసుకు నిదర్శనమని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. మంత్రి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో నందు 9,38,925 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్ కి విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 19 మంది బాధిత కుటుంబ సభ్యులకు వచ్చిన 9 లక్షల 38 వేల 925 రూపాయలను చెక్కుల రూపంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నంద్యాల నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అతి కొద్ది కాలంలోనే 3 కోట్ల 13 లక్షల 73 వేల 455 రూపాయలను 418 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని ఫిరోజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియర్ ఖలీల్, గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ సురేష్ కుమార్, మాజీ కౌన్సిలర్ కృపాకర్, బుగ్గ రాముడు, గోస్పాడు ఫరూక్ హుస్సేన్ మరియు వార్డు ఇన్చార్జిలో, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండ.


**..నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 02:**పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా ఉంటుందని, సీఎం చంద్రబాబు నాయుడు కూడా పేద రోగులను దృష్టిలో పెట్టుకొని సీఎం రిలీఫ్ కు ఎంపీ గా తాను సిఫారసు చేయగానే అవసరమైన నిధులు విడుదల చేయడం అభినందనీయమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల బొమ్మలసత్రం లోని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు.
నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బోరెడ్డి వెంకట కృష్ణారెడ్డి కి రూ.1,51,616 లు, నంద్యాల ఎస్ బి ఐ కాలనీకి చెందిన శివశంకవ రెడ్డికి రూ.132,620 లునంద్యాల పట్టణం నడిగడ్డకు చెందిన ఎస్. మహబూబ్ బాషా కు రూ. 35,900 లు, గోస్పాడు మండలం దీబగుంట్ల కు చెందిన వై. ఓబులేసుకు రూ. 35914 లు, ఆళ్ళగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం, ఎరగుడిదిన్నె గ్రామానికి చెందిన ఎన్. తిక్క నవసమ్మ కు రూ. 42000 లు, కొత్తపల్లి మండలం దుద్యాల గ్రామానికి చెందిన ఎం. ననాగ లింగమ్మ కు రూ. 32,324 లు, నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన సయ్యద్ షాహిదాకు రూ. 30514 లు, దొర్నిపాడు గ్రామానికి చెందిన సి.ఈశ్వరమ్మ కు రూ.143490 లు, నంద్యాల నీలివీధికి చెందిన నాగ లక్ష్మమ్మ కు రూ.60,000 లు, కర్నూలు శారదా నగర్ కు చెందిన జి. నార్దిని కి రూ.40810 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. మా వినతిని మన్నించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు వెంటనే విడుదల చేసినందుకు, నిధుల విడుదలకు కృషి చేసిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి భాధితులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి తదితర టీడీపీ నాయకులు ఉన్నారు.

# ప్రజల సేవలో శిల్పా కుటుంబం ఎవరికీ తలవంచదు.

**- మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 02:**రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడమే శిల్పా కుటుంబం లక్ష్యమని, ఆ క్రమంలో తాము ఎప్పుడూ తప్పు చేయమని, ఎవరికీ తలవంచబోమని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం నంద్యాల పట్టణంలోని శిల్పా సేవాసమితి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శిల్పా మహిళా బ్యాంక్ ద్వారా 132 మంది మహిళలకు సుమారు 20 లక్షల 19 వేల రూపాయల విలువైన రుణాల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే తమ ఆకాంక్ష అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ...శిల్పా కుటుంబం చేస్తున్న సేవలపై టిడిపి నేతలు చేసిన విమర్శలపై ధ్వజమెత్తారు.. గత రెండు దశాబ్దాలుగా పేదలు, రైతుల కోసం శిల్పా కుటుంబం పని చేస్తోందని గుర్తు చేశారు. శిల్పా సహకార్ స్టోర్స్‌లో 10% డిస్కౌంట్‌తో సరుకులు అందిస్తుంటే, ఏబిఎన్ చానల్ లో తప్పుడు ప్రచారం చేయడం తగదని హితవు పలికారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో కోట్లాది రూపాయల విలువైన 2 ఎకరాల స్థలాన్ని టీడీపీ కార్యాలయానికి నెలకు కేవలం వెయ్యి రూపాయల చొప్పున 33 ఏళ్ల పాటు లీజుకు ఇవ్వడాన్ని ఆయన తప్పు పట్టారు. సేవ చేయలేకపోతే విమర్శించవద్దని...: "సేవ చేయడం చేతకాకపోయినా పర్వాలేదు కానీ, చేస్తున్న వారిపై బురద చల్లడం సరికాదన్నారు. మీకు శక్తి ఉంటే మేం చేసే సేవా కార్యక్రమాలను మీకే అప్పగిస్తాం, నిరభ్యంతరంగా కొనసాగించండి" అని సవాల్ విసిరారు. నైపుణ్యాభివృద్ధికి మద్దతు పలుకుతూ.. రుణాలు పొందిన మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైతే మరిన్ని స్కిల్ ట్రైనింగ్ కోర్సులు అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, బ్యాంకు సిబ్బంది మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

EDITOR.PRINTED,PUBLISHED AND OWENED BY CHINNA MATHANGI SREENIVASULU AND PRINTED AT:JRD PUBLICATIONS, # 11-107, ABBAS NAGAR, DISTRICT- KURNOOL,ANDHRA PRADESH- 518002 AND PUBLUSHED FROM #24-100B, HARIJANAWADA, NANDYAL, ANDHRA PRADESH- 518501 RNI : APTEL/2023/89112, PHONE NO: 81211 33006, EMAIL ID : SREENIVAS.CM77@GMAIL.COM

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 3 మే 2026

# భూగర్భ జలాల పెంపుతో సమగ్ర అభివృద్ధి లక్ష్యం.

**..హనుమంతునిగుండం చెరువులో పూడికతీత పనులకు శ్రీకారం.**

**..జలధార - జలహారతి'తో జలమట్టం 3 మీటర్లు పెంపు లక్ష్యం.**

**..చెరువుల పునరుద్ధరణతో వ్యవసాయానికి కొత్త ఊపు.**

**..ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**





**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె / నంద్యాల, మే 02:**
జిల్లాలో భూగర్భ జలాల పెంపు, వ్యవసాయ అభివృద్ధి మరియు ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కొలిమిగుండ్ల మండలంలోని హనుమంతునిగుండం చెరువులో పూడికతీత పనులను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ శివశంకర్ రెడ్డి, డ్వామా పిడి సూర్యనారాయణ, భూగర్భ జిల్లా అధికారి రఘురాం, ఆర్డీఓ నరేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 'జలధారజలహారతి' కార్యక్రమం ద్వారా భూగర్భ జల మట్టాన్ని కనీసం 3 మీటర్ల మేర పెంచే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేస్తే భూమిలో నీటి నిల్వలు పెరిగి, వ్యవసాయం మరియు తాగునీటి సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారం లభిస్తుందని వివరించారు. శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి చెరువులు, కుంటలను పునరుద్ధరించడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచవచ్చని మంత్రి పేర్కొన్నారు. కొలిమిగుండ్ల మండలంలోని కనకాద్రిపల్లి, రామ్మోహన్ చెరువు, తిమ్మనాయునిపేట చెరువుల్లో పూడిక మట్టి తొలగించి రైతులకు అందించడం వల్ల వందల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.
నీటి సంరక్షణలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన కృషిని కొనియాడుతూ ఆయనను "భగీరథుడు"గా అభివర్ణించారు. ప్రస్తుతం నిధుల కొరత ఉన్నప్పటికీ పనులను ఆపకుండా ముందుకు తీసుకెళుతున్నామని, కొంతమంది ప్రజాప్రతినిధులు స్వయంగా నిధులు సమకూర్చి మోటార్ల మరమ్మతులు చేయించిన విషయాన్ని గుర్తుచేశారు. పడమటిపల్లి ప్రాంతంలో ఎస్.ఆర్.బి.సి ద్వారా లిఫ్ట్ పనులు తక్కువ సమయంలో పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం నీటి కోసం 400600 అడుగుల లోతు వరకు బోర్లు వేయాల్సి వస్తోందని, భూగర్భ జల మట్టం పెరిగితే మోటార్లపై ఒత్తిడి తగ్గి విద్యుత్ వినియోగం గణనీయంగా తగ్గుతుందని మంత్రి చెప్పారు. దీని ద్వారా ప్రభుత్వానికి భారీ స్థాయిలో ఆదా సాధ్యమవుతుందని వివరించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఫీల్డ్ మరియు టెక్నికల్ సిబ్బంది కాలువల పనులను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ నాణ్యత ప్రమాణాలను పాటించాలని మంత్రి ఆదేశించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొంటూ త్వరలో పెద్ద ఎత్తున శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాలువల పనులకు రైతులు తమ ట్రాక్టర్లను అందించాలని కోరారు. భూగర్భ జలాల పెంపు కూడా అందరి బాధ్యతేనని ఉద్ఘాటించిన మంత్రి, వ్యవసాయం మరియు ఉద్యానవన అభివృద్ధి కోసం గ్రామాల వారీగా పంటల అనుకూలతపై సర్వేలు నిర్వహించి రైతులకు మార్గనిర్దేశం చేయాలని హార్టికల్చర్ అధికారులను సూచించారు. ఇరిగేషన్ మరియు ఉపాధి హామీ శాఖలు కలిసి చెరువులు, కుంటలను అభివృద్ధి చేసి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. కృషి చేస్తే భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం, తాగునీటి సమస్యలు తగ్గుతాయని ప్రజలకు భరోసా ఇచ్చారు.
జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో నీటి కొరత సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి వేగంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 40 గ్రామాలు తీవ్రమైన నీటి సమస్యను ఎదుర్కొంటుండగా, భూగర్భ జలాలు తీవ్రంగా తగ్గిన గ్రామాల సంఖ్య 165కి చేరిందన్నారు. ఈ గ్రామాల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. జిల్లాలో 27 కాస్కేడ్ వ్యవస్థల అభివృద్ధికి చర్యలు చేపట్టామని, ఏప్రిల్ 6న ప్రారంభమైన పనులను వర్షాకాలానికి ముందే 100 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్మికులు ఉదయం, సాయంత్రం సమయాల్లో మాత్రమే పనులు నిర్వహించేలా సూచనలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. బనగానపల్లె కాస్కేడ్ నంబర్23కు ప్రాధాన్యత ఇచ్చినట్లు, ఇది సుమారు 13 చెరువులను అనుసంధానించి పశ్చిమ ప్రాంతానికి నీటి సరఫరా అందించే విధంగా అభివృద్ధి చెందుతోందని వివరించారు. ఐదు మండలాల్లో సుమారు 70 చెరువుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, పర్కోలేషన్ ట్యాంకులు, చెక్ డ్యామ్‌లు, చెక్ వెల్స్, స్లూయిస్‌లు వంటి నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. కొండ ప్రాంతాల్లో ట్రెంచ్‌లు, రాక్ ఫిల్ డ్యామ్‌లు, లూజ్ బౌల్డర్ నిర్మాణాల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసే ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. కాస్కేడ్ వ్యవస్థల్లో నీటి ప్రవాహం నిరంతరం కొనసాగేందుకు ఫీడర్ ఛానళ్లలో పూడికతీత, పిచ్చిమొక్కల తొలగింపు పనులు చేపడుతున్నామని చెప్పారు. ప్రస్తుతం హనుమంతునిగుండం కాస్కేడ్‌ను నమూనాగా అభివృద్ధి చేసి, చేపట్టిన పనులను ముఖ్యమంత్రికి ప్రదర్శించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో భూగర్భ జల మట్టం సగటుగా 7.5 మీటర్ల లోతులో ఉండగా, కొలిమిగుండ్ల ప్రాంతంలో ఇది 16.5 మీటర్లకు పడిపోయిందని, అయితే గత ఏడాదితో పోలిస్తే కొంత మెరుగుదల నమోదైనట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో పోస్ట్ మాన్సూన్ సమయంలో 3 మీటర్ల లోపు, వేసవిలో 8 మీటర్ల లోపు భూగర్భ జల మట్టాన్ని నిలుపుదల చేయడం లక్ష్యమని తెలిపారు. కాస్కేడ్ పరిధిలోని పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన యంత్రాలను వినియోగిస్తున్నామని చెప్పారు. వ్యవసాయాభివృద్ధికి అనుకూల పరిస్థితులను ఉపయోగించుకుని పంట మార్పిడి, హార్టికల్చర్ అభివృద్ధి ద్వారా రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల స్థిరత్వం కోసం వాటర్ యూజర్ అసోసియేషన్ల ద్వారా నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని సూచించారు. "నీరే నిజమైన సంపద. భవిష్యత్తు తరాలకు నీటి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం" అని కలెక్టర్ స్పష్టం చేశారు.



# కొలిమిగుండ్లలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం.

**..సొంత నిధులతో రూ. 9 లక్షల వ్యయంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు.**

**..ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించడమే లక్ష్యం: మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.**

**..ప్లాంట్ నీటిని స్వయంగా రుచి చూసి నాణ్యత పరిశీలించిన మంత్రి, కలెక్టర్.**

**..సేవా దృక్పథంతో చేపట్టిన కార్యక్రమం అభినందనీయం. కలెక్టర్ రాజకుమారి గణియా.**





**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె/నంద్యాల, మే 02:**
ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించడమే లక్ష్యమని రోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. శనివారం బనగానపల్లె నియోజకవర్గం కొలిమిగుండ్ల మండల కేంద్రంలో ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తో కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు సురక్షితమైన మరియు నాణ్యమైన తాగునీటిని అందించడమే ఈ ప్లాంట్ ఏర్పాటు లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో శుద్ధమైన నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని, సేవా దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. ప్రారంభోత్సవం అనంతరం మంత్రి, కలెక్టర్ ఇద్దరూ స్వయంగా ప్లాంట్‌లో ఉత్పత్తి చేసిన మంచినీటిని తాగి నాణ్యతను పరిశీలించారు.
జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, మంత్రి గారు తన సొంత నిధులు రూ. 9 లక్షలతో ఈ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సొంత నిధులతో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం వంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం

**: బైకులు ధ్వంసం.. చర్యలు శూన్యం.!**



**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల మే 02:**
నంద్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ బాధ్యతారాహిత్యం సిరివెళ్లలో చర్చనీయాంశమైంది. ఈ నెల 29న నంద్యాల నుండి పెద్దకంబలూరు వెళ్తున్న ఏపీ 21 జెడ్ 0710 నంబర్ గల బస్సు, డ్రైవర్ బి.బి. భాస్కర్ అతివేగంగా నడపడం వల్ల రోడ్డు పక్కన ఆపి ఉంచిన రెండు బైకులను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుమారు పదిహేనువేల రూపాయల నష్టం వాటిల్లగా, ప్రమాదం తర్వాత డ్రైవర్ బస్సును ఆపకుండా వెళ్ళిపోవడం గమనార్హం. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా, బాధ్యుడైన డ్రైవర్‌పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. పోలీసు శాఖవారు డ్రైవరు తో సంప్రదించినా అతని నుండి ఎటువంటి స్పందన లేకపోవడం చాలా శోచనీయం అని బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా డిపో ఎం.ఎస్, ఆర్.ఎం స్పందించి తక్షణ విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేయాలని సిరివెళ్ల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కాలి స్థలాలు కనిపిస్తే కబ్జా చేస్తున్నారు.

**మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి.**





**ఆంధ్ర ప్రగతి కల్లూరు మే 02:** కల్లూరు మండలం బస్తిపాడు గ్రామ పొలిమేరలో ఉన్న సమాధులపల్లెలో కోట్ల విలువైన గ్రామకంఠం భూమిని టిడిపి నాయకులు కబ్జాయత్నాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి అడ్డుకున్నారు.బస్తిపాడు గ్రామ పొలిమేరలో ఉన్న సమాధులపల్లె గ్రామ కంఠంను సందర్శించి మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పరిశీలించినారు. కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ...ఖాళీ భూమి కనిపిస్తే చాలు భూకబ్జాలకు పాల్పడుతున్న టిడిపి నాయకులు. గ్రామ ప్రజల అవసరాల దృష్ట్యా కేటాయించిన కోట్ల రూపాయల విలువైన భూమిని కాజేయడానికి ప్రయత్నించిన టిడిపి నాయకులన వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి అడ్డుకున్నారు.టిడిపి నాయకులు యథేచ్ఛగా కబ్జాలకు పాల్పడుతున్నారని, అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మండిపడ్డ కాటసాని రామభూపాల్ రెడ్డి వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే కబ్జా చేసిన భూములను ప్రజలకే తిరిగి అందిస్తామని హామీ, కబ్జాదారులకు వత్తాసు పలికే అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని కాటసాని రాంభూపాల్ రెడ్డి హెచ్చరించారు.ప్రజల ఆస్తులను కాపాడటం మా బాధ్యత, కబ్జాదారులపై కఠిన చర్యలు తప్పవని మాజీ ఎమ్మెల్యే కార్ సాని రాంభూపాల్ రెడ్డి ఘాటైన హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం నాయకులు బస్తిపాడు కల్లా వెంకటరమణారెడ్డి, పెద్దపాడు శ్రీధర్ రెడ్డి, పుసులూరు రామకృష్ణారెడ్డి,కేశవరెడ్డి,రెమడూరు నారాయణరెడ్డి, చిన్నటేకూరు ఈశ్వరయ్య, పెద్దటేకూరు హనుమంత రెడ్డి, ఉలిందకొండ ఏవి రమణారెడ్డి, లక్ష్మీపురం సత్యం రెడ్డి, మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నీట్ పరీక్షలకు కట్టుదిట్టమైన**

# భద్రతా ఏర్పాట్లు.

**..జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా క్రైమ్ మే 02:**
మూడవ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడనున్న నీట్ పరీక్షల సందర్భంగా కర్నూలు పట్టణంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కర్నూలు పట్టణంలో మొత్తం 16 పరీక్షా కేంద్రాలలో 5,040 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షలు ప్రశాంతంగా, అవాంతరాలు లేకుండా జరిగేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంది.ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులపై కఠిన నిఘా ఉంచడం జరుగుతుంది.
పరీక్ష సమయాల్లో విద్యార్థులు సమయానికి ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో రావాలని సూచించారు.

# దేశవ్యాప్త గ్యాస్ ధరల పెంపుపై నిరసన..

## కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 02:** దేశవ్యాప్తంగా కోట్లాది మంది సామాన్య, మధ్యతరగతి కుటుంబాల జీవన ప్రమాణాలను గ్యాస్ ధరల పెరుగుదల అతలాకుతలం చేస్తోంది. ప్రభుత్వం చెప్పే సాకులు దేశ ప్రజల ఆకలిని తీర్చవు. గతంలో సామాన్యుడికి అందుబాటులో ఉన్న సిలిండర్ ధరను నేడు వేయి రూపాయలు దాటించి, సబ్సిడీని నామమాత్రం చేయడం దేశ ప్రజలను వంచించడమే.ధరల పెంపును వెంటనే రద్దు చేయాలి: పెంచిన గ్యాస్ ధరలను వెనక్కి తీసుకుని, దేశవ్యాప్తంగా పాత ధరలనే అమలు చేయాలి. సబ్సిడీ పునరుద్ధరణ: గ్యాస్ సబ్సిడీని సామాన్యుడికి ఉపయోగపడే విధంగా పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలి. అంతర్జాతీయ కారణాలను సాకుగా చూపి, దేశ ప్రజల జేబులను గుల్ల చేయడం ఆపాలి. దేశంలోని ప్రతి గడప నుంచి వస్తున్న ఈ ఆవేదనను కేంద్ర ప్రభుత్వం గుర్తించాలి. లేనిపక్షంలో, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున పోరాటాలు తప్పవు.